# ★ దయలేని దైవం ★

రచన "వెంకట"

వెంకట్రావలా టెలిగ్రాం చూస్తూ నిలబడ్డాడు. అర్థం పొంకికలోని ఆ పొడి అక్షరాల్లో యింకా యేమి గూఢార్థంవుందేమో అతని ఆశ. అయితే అందులో యింకా ఏ విశేషార్థంలేదు. "నీవుద్యోగం పోయింది, నిన్ను తీసేస్తున్నాం" అని ఆ టెలిగ్రాం భావం.

టెలిగ్రాంశక్తికి వెంకట్రావు చాలా ఆశ్చర్యపడ్డాడు రెండు పొడిఅక్షరాలతో అతని ఆనంద సౌధన్ని కూలద్రోసేస్తున్నాది. అతని జీవితం క్లిష్టతమంగా చేస్తున్నది అతని కుటుంబాన్ని దుఃఖభరితంగా, నిరాధారంగాచేసేస్తున్నది. అబ్బ ఎంతటివార్త తీసుకొచ్చింది, పూర్వం "నీకు వుద్యోగం ఇక్కడ దొరికింది'' అన్న సంతోష, సుఖమయ వార్తను తీసికొచ్చి, మండటెండల లోకాపురం చేస్తున్న తన కుటుంబాన్ని. తనని ఒక చెట్టునీడను తీసుకొచ్చింది మళ్లీ యిప్పుడా టెలిగ్రామే యిలాచేసింది. నిరాధారంగా నిర్భయంగ నిష్కల్మషంగా, బ్రతుకుతూన్న ఆమధ్య కుటుంబీకుల గూట్లో మన్నుకొట్టినదా టెలిగ్రామే

వెంకట్రావును, ఎందుకు తన్ను తీసేసేరో తెలీదు. తగిన విద్యాభ్యాసం లేదాఅంటే యస్. యస్ ఎల్ సి మొన్ననే ప్యాసయ్యాడు సందు దొరికినప్పుడల్లా సామాన్యంగా అందరూ చేస్తున్నట్లుకాకుండా, చెయ్యి తడుపుకొనే వ్యక్తికాదు నిజాయితీమీద జీవితాన్ని సాధించాలనే వ్యక్తి అయినా అతనికి ఆఆఫీసులో తావులేదు సత్యానికి తావులేదూ? నిష్కల్మష హృదయులకి నిరాడంబర జీవనానికి అక్కడ తావులేదూ?

వెంకట్రావు 2[illegible] ఏండ్ల వ్యక్తి. భార్య లక్ష్మి అప్పుడే వారిద్దరు బాలికలకు జన్మంయిచ్చేరు. వెంకట్రావుతండ్రి సుబ్బయ్యశాస్త్రి సుబ్బయ్యశాస్త్రికి 80ఏండ్లుంటాయి మరి ఆ కుటుంబాలలో వాళ్ళవాళ్ళమని చెప్పుకోతగ్గవాళ్ళెవరూలేరు. వెంకట్రావు తల అమ్ముకుంటేతప్ప మరిచెప్పుకో తగ్గ ఆస్థి ఏదీలేదు. 80 ఏండ్ల ముసలి ఆయవారంమెత్తి, వెంకట్రావుని యెస్ యెస్.యల్. సి. దాకా చదివించేడు. వెంకట్రావు తండ్రిని కష్టపెట్టకుండా, కృతార్థుడయ్యాడు.

ఆ టెలిగ్రమ్ తీసికెళ్ళి, భార్యకిచ్చేడు. భార్య టెలిగ్రాంయింగ్లీషు చదవగలదే. ఆమెనోటంట మాటరాలేదు ఆశ, సుఖానికి తావైన ఈ ప్రపంచంలో, నిరాశ, దుఃఖానికి తావైన మనుష్యుల నెందుకు సృజిస్తావు భగవంతుడా? జ్యోతీ! ఆనాడు నిరాధారంగావున్న యీ కుటుంబాన్ని రక్షించిన పరంజ్యోతీ దయలేదా? నిరాశా మానవులను దుఃఖితప్రణయమ్ములను విధి యెందుకు సృష్టిస్తున్నావు? అందర్నీ ఆశావంతులుగాను, విజయపణయులుగాను సృష్టించే శక్తిలేదూ? ఒకవేళ సృజించినా, వాటిని బొమ్మలక్రిందే ఉంచెయ్యి! ఏబాధా వుండదు. వాటికి జీవంపొయ్యడం యెందుకు? వాటికి సుఖాలు ముందర చవిజూపించి, కష్టాలుపాలు చేస్తావెందుకు? వెన్నెల నిస్తావు ఆనందపమంటావు యింతలోనే మబ్బునుతెచ్చిపెడ్తావు, లేదా సహజప్రణయిని నిలేకుండా జేస్తావు, మేం బాధపడ్తుంటే నీకు యిష్టమా విధి! అని ఆమె గోడకు చేరగిలుతూ, అనుకుంటున్నాది

దయలేని దైవం యెంతపనైనాచేస్తుంది వెనుతీయదు. ముష్టివాడు వచ్చి వాళ్ళగుమ్మంలో

బాబూ ! ముష్టియ్యరా? అని దీనంగా ప్రార్థిస్తున్నారు. మొదటికూతురు పోరా మాకే తిండికి లేదు, మేం ఏమిటివేస్తాం! ధనవంతుల యింటికి పో! వాళ్ళు ఏమయినా సహకారం చేస్తారు. అని అంటున్నది. ఈ మాటలు వెంకట్రావు హృదయాన్ని కలవరపరచినై. హృదయస్పందన హెచ్చయింది కసిమాలిన ఆ శరీరంపై యెవరో కసి తీరునట్లుగ. కత్తితో: కఠినంగా కఠిన హృదయాలతో కదిల్చేస్తున్నారు ఏ ఆశ పెట్టుకొని తండ్రి తన్ని యిందాకా చదివించేదో ఆ ఆశ నిరాశ అయింది. ఏ లేతహృదయంతో తాను భార్యను పెండ్లాడాడో, ఆ ఆశ నిరాశ అయింది. ఏ ఆశతో తను జీవిస్తున్నాడో, ఆ ఆశ హతాశ అయింది. ఇంకే ఆశతో బ్రతుకుతాడు. మరో వుద్యోగం దొరకేసరికి రెండు నెలలైనా అవక తప్పదు. ఈ రెండునెలలు గ్రాసం యెక్కడిది? భూములమీద శిస్తులున్నాయా అంటే అసలు భూమే లేనివాళ్ళకి ఒక ముసలివాణ్ణి, ముగ్గురు ఆడవాళ్ళని, తన్ను పోషింపలేని అసమర్థుడయ్యాడు. అది అతని అసమర్థత కాదు దయలేని దైవసంకల్పన. అతని "కర్మం" విధివ్రాత. పూర్వజన్మ సుకృతం.


## పెళ్లిపందిరి

శోభించడానికి చిన్నసలహా

పెళ్ళివారికి విందులతోబాటు వినోదాలుకూడా కలిగించాలంటే మాకు చెప్పండి.

## భరతనాట్యాలు

ఇంపైన సంగీతం సొంపైన డ్యాన్సులు;

కథాకళి, కూచిపూడి, మొదలు ఆధునిక సినిమారకం డ్యాన్సుల వరకూ అద్వితీయంగా ప్రదర్శిస్తారు.

శ్రీమతి మణికుమారి, సుగుణ,
సత్యవతి, సూర్యనారాయణ,
బేబీకృష్ణవేణి మొదలగువారు

భరతనాట్యము
సరస్వతీనాట్యబృందం

వివరాలకు

శ్రీ సరస్వతీ నాట్యబృందం
మంగళవారంపేట
రాజమండ్రి